# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 103 గుంటూరు, మంగళవారం 23- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## బెల్టు షాపులపై కఠిన చర్యలు



**అమరావతి, డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బెల్టు షాపులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో ఇవాళ(సోమవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**సీఎం చంద్రబాబుతో శంకరరావు భేటీ..** మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

## ప్రశాంతం గా ఉన్న పల్నాడులో మళ్లీ రక్తపాతం

### వేట కొడవళ్లతో నరికి ఇద్దరు అన్నదమ్ముల హత్య.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో అర్ధరాత్రి ఘటనవేట కొడవళ్లతో కిరాతకంగా నరికి చంపిన దుండగులు, మృతులు టీడీపీ సానుభూతిపరులు హనుమంతరావు, శ్రీరామమూర్తి కుటుంబ,రాజకీయ కోణాల్లో పోలీసుల దర్యాప్తు,నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లాలో మరోసారి నెత్తురు పారింది. దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో ఇద్దరు అన్నదమ్ములు దారుణ హత్యకు గురవడం తీవ్ర కలకలం రేపింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దుండగులు వేట కొడవళ్లతో వారిని కిరాతకంగా నరికి చంపారు. మృతులను టీడీపీ కార్యకర్తలైన కొత్త హనుమంతరావు,కొత్త శ్రీరామమూర్తిగా పోలీసులు గుర్తించారు. ఈ జంట హత్యలతో గ్రామంలో భయాందోళన నెలకొంది. అడిగొప్పల గ్రామానికి చెందిన హనుమంతరావు, శ్రీరామమూర్తి సోదరులు. గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వీరిపై ప్రణాళిక ప్రకారం దాడికి పాల్పడ్డారు. గ్రామ శివారులోని ఓ బండరాయి వద్ద హనుమంతరావు మృతదేహం లభించగా, నీలంపేట అమ్మవారి గుడి దగ్గర ఉన్న వాటర్ ప్లాంట్ సమీపంలో శ్రీరామమూర్తిని హతమార్చారు. ఇద్దరినీ అత్యంత పాశవికంగా వేట కొడవళ్లతో నరకడంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పరిశీలించి,వివరాలు సేకరించారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తులో కుటుంబ కలహాలు ఒక కారణంగా పోలీసులు భావిస్తున్నప్పటికీ, రాజకీయ కోణాన్ని కూడా తోసిపుచ్చడం లేదు. ఈ ఘటనతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. కొన్ని రోజుల క్రితం సమీపంలోని గుండ్లపాడు గ్రామంలో ఇలాగే జంట హత్యలు జరిగాయి. దాని నుంచి తేరుకోకముందే ఇప్పుడు జరిగిన ఈ ఘటనతో పల్నాడు వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

## వాజ్‌పేయి గురించి

### నేటి యువత తెలుసుకోవాలి:

**పశ్చిమగోదావరి, డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు (సోమవారం) ఉండి బైపాస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉ

2 లో



## అరాచకాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం..

### జగన్ అండ్ కోకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్



**అమరావతి, డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సేఫ్టీ టూరిజం పాలసీ రావాలని తాను స్పష్టంగా చెప్పానని ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తే పోలీసులను అరెస్టు చేస్తాం.. చంపేస్తాం అని జగన్ అండ్ కో చెబుతుంటే.. ఎలా అని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీ నాయకులు బెదిరించడాలు మానేయాలి.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు పవన్ కల్యాణ్. వైసీపీ నేతలు ఇలా మాట్లాడుతుంటే తాము చూస్తూ ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. జనసేన నేతలతో మంగళగిరిలోని ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఇవాళ(సోమవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి జనసేన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, పలు కార్పొరేషన్‌ల చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలను ఉద్దేశించి మాట్లాడారు పవన్ కల్యాణ్. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామనే ప్రకటనలను పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు నమ్మవద్దని సూచించారు. అధికారులు, ప్రజలు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి రారని.. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఏపీకి, భారతదేశ సమగ్రతకు భంగం వాటిల్లకుండా చూస్తానని స్పష్టం చేశారు. దానికోసం ఎన్ని ఎత్తులు అయినా వేసేందుకు తాను సిద్ధమని చెప్పుకొచ్చారు. జగన్ అండ్ కో రౌడీలను వెనుకేసుకువస్తాం.. గంజాయి రౌడీలను తీసుకువస్తాం అంటే.. తాము చూస్తూ ఊరుకు

2 లో

## విజయవాడలో మరిన్ని జాతీయ పోటీలకు కృషి: ఎంపీ శివనాథ్



**విజయవాడ, డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ప్రారంభమైంది. ఈరోజు (సోమవారం) చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 78వ జాతీయ అంతర్ రాష్ట్ర, 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. నేటి నుంచి ఈనెల 28 వరకు యోనెక్స్ సన్రైజ్ జాతీయ

2 లో

## వైసీపీకి అనిత స్ట్రాంగ్ కౌంటర్



**ప్రకాశం, డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని వ్యాఖ్యలు చేశారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. మేక తలలు నరికి రక్తాభిషేకాలు చేయిస్తూ నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ కాపాడడం పోలీసులకు ఒక ఎత్తైతే... రౌడీ మూకలను కంట్రోల్ చేయటం సవాలుగా మారిందని అన్నారు. పీపీపీ విధానంలో భాగస్వామ్యమైన వారిని అరెస్టు చేస్తామని జగన్ మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని... రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీకి బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. గతంలో గంజాయి హబ్‌గా ఉన్న ఏపీని

2 లో

## వైసీపీలో మరో సంక్షోభం.

**పల్నాడు జిల్లా, డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఎన్నో రోజులుగా అంతర్గతంగా కొనసాగుతున్న వర్గ విభేదాలు ఇప్పుడు బహిరంగంగా బయటపడటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సత్తెనపల్లి నియోజకవర్గం

2 లో



## అరాచకాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం.. జగన్ అండ్ కోకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్

ంటామా అని మందలించారు పవన్ కల్యాణ్.
జ్యూడీషియరీ పరంగా ఇబ్బందులు ఉంటాయని పోలీసులు కూడా భయపడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ చాలా కీలకమని.. వాటిని కంట్రోల్ చేస్తేనే రాష్ట్రంపై నమ్మకం ఉంటుందని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు, ఇతర పార్టీల్లోని నాయకులు తమకు మద్దతుగా నిలవాలని సూచించారు. క్రిమినాలిటీ పెరిగితే ఈ రాష్ట్రాన్ని ఎవరూ బాగు చేయలేరని అన్నారు. పొలిటికల్ లీడర్ షిప్ రాష్ట్రంలో వ్యవస్థలను చంపేసిందని విమర్శించారు. వారిప్రమేయం లేకుండా అధికారులు ఏమీ చేయలేని పరిస్థితికి ఏపీని తీసుకుచ్చారని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాలి:

ందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర్ణ చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.
కాగా.. భీమవరంలో అటల్ - మోదీ సుపరిపాలన బైక్ ర్యాలీ నిర్వహించారు. విస్సాకోడేరు వంతెన వద్ద నుండి ఉండి బైపాస్ రోడ్డు వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు.

## వైసీపీకి అనిత స్ట్రాంగ్ కౌంటర్

గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వద్దని గత ప్రభుత్వంలో ఏ ఒక్క కార్యక్రమానికైనా జగన్ హాజరయ్యారా అని ప్రశ్నించారు. గంజాయి సాగుని జీరోకు తీసుకువచ్చామని తెలపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా పట్టుకుని కేసులు పెడుతున్నామన్నారు. రౌడీమూకల ఆటలు కూడా కట్టడి చేస్తామని వెల్లడించారు.
వైసీపీ నాయకులు ఎవరిపైనా తాము కక్షలు పెట్టుకోలేదని.. తాము కక్ష సాధింపుకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్డుపై తిరుగుతారా అని నిలదీశారు. బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని హోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

## విజయవాడలో మరిన్ని జాతీయ పోటీలకు కృషి: ఎంపీ శివనాథ్

బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. విజయవాడలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు జరగడం గర్వకారణమన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం జాతీయ%-%అంతర్జాతీయ పోటీలకు అనుకూలంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఆధునీకరణ చేశామన్నారు. యోనెక్స్ సన్రైజ్ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు యువ క్రీడాకారులకు మంచి వేదిక అని చెప్పుకొచ్చారు. పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ వంటి స్టార్ షట్లర్ల పాల్గొనడం యువతకు ప్రేరణ అని తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ పోటీలను విజయవాడకు తీసుకురావడానికి కృషి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.
కాగా.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శాప్ చైర్మన్ రవి నాయుడు, స్వచ్ఛంద్రా కార్పొరేషన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.సింధు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీలో మరో సంక్షోభం.

లో పార్టీ కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పదవుల్లో ఉన్న నేతలు ఒకరి తర్వాత ఒకరు రాజీనామాలు చేయడంతో వైసీపీలో తీవ్ర కలకలం నెలకొంది. అసంతృప్తి.. ఈ పరిణామాలకు కేంద్రబిందువుగా సత్తెనపల్లి ఇన్‌చార్జి గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వ్యవహారం మారినట్లు సమాచారం. మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత అంబటి రాంబాబు వర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టి, పార్టీని ఏకపక్షంగా నడుపుతున్నారని ఆరోపిస్తూ పలువురు నేతలు బహిరంగంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంతృప్తి చివరికి రాజీనామాల రూపంలో ఒక్కసారిగా బయటపడింది. సత్తెనపల్లి రాజకీయాల్లో అంబటి రాంబాబు వర్గానికి గణనీయమైన పట్టుందని ఆయన వర్గం చెబుతోంది. గతంలో వైసీపీని బలోపేతం చేసిన తమ వర్గాన్ని ప్రస్తుతం పూర్తిగా పక్కన పెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నిర్ణయాల్లో తమను సంప్రదించడం లేదని, స్థానిక కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, కేవలం ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారని అసంతృప్త నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి నాయకత్వం ఏకపక్షంగా మారిందని, పార్టీ శ్రేణుల్లో సమన్వయం లేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండల, గ్రామస్థాయి నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ అంతర్గత విభేదాలకు పరాకాష్టగా వరుస రాజీనామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ సత్తెనపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్న రావిపాటి పురుషోత్తం తన పదవికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మండల అధ్యక్షుడే తప్పుకోవడం తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గుంటూరు నగర మాజీ మేయర్, టీడీపీ రాష్ట్రనాయకులు శ్రీ కన్నా







**పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తనపల్లి టౌన్ పరివర్తనలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గుంటూరు నగర మాజీ మేయర్, టీడీపీ రాష్ట్రనాయకులు శ్రీ కన్నా నాగరాజు గారు మరియు రాష్ట్ర భట్రాజు కార్పొరేషన్ ఛైర్మెన్ సరికొండ వెంకటేశ్వరరాజు రాష్ట్ర పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి యెల్లినేడి రామస్వామి దరువూరి నాగేశ్వరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చోట శ్రీను రాష్ట్ర రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ మక్కపాటి రామచంద్ర రావు, ఆశీర్వాదం నియోజకవర్గ తెలుగుయుత అధ్యక్షుడు మక్కపాటి రవిచంద్ర జాన్ బాబు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు తోట అంబికా టౌన్ మహిళా అధ్యక్షురాలు కందిమళ్ల రజిని నియోజకవర్గ వివిధ హోదాలో ఉన్న నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## భక్తి,శ్రద్ధలతో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల :** బాపట్ల జిల్లా చీరాలలోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.
దైవ కుమారుడు మానవరూపిగా అవతరించిన పర్వదినాన్నే క్రిస్మస్ పండుగగా జరుపుకుంటామని కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎం. శ్రీమన్నారాయణ, హెచ్ఆర్ఎం అసోసియేట్ డీన్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, ఎక్స్ఎల్ఆర్ఐ ఢిల్లీ ఎన్సీఆర్ క్యాంపస్ హాజరయ్యారు. కార్యక్రమానికి కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయాశీలరావు అధ్యక్షత వహించగా, కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సెయింట్ జాన్ ప్యారిస్ సంఘ కాపరి చంద్రకాంత్ దైవ సందేశాన్ని అందించి క్రిస్మస్ పండుగ ప్రాధాన్యతను వివరించారు.
అనంతరం ముఖ్య అతిథి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి వారికి భారం కాకుండా స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనలో కృషి చేసి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులతో కలిసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. అనంతరం




క్యాండిల్ సర్వీస్ నిర్వహించి, కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథి శ్రీమన్నారాయణను శాలువా, పూలమాలలు, బొకే అందించి ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది షిఫోరా, డాక్టర్ గారపాటి మంజుల, సుమ, చిన్న పాప, షీలా, పార్వతి, కృష్ణవేణి, గాస్పర్, రవిచంద్ర, అధ్యాపకేతర సిబ్బంది వినీల, నీలిమ, జార్జి విన్సెంట్, జ్యోతి, లక్ష్మయ్య, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గి మండలం పోలేపల్లి గ్రామంలో దారుణం...

- రేషన్ కోటా కోసం మాదిగలపై పెరిక కులస్తుల దాడి..
- కర్రలు,బరిసెలతో, కొడవళ్లతో దాడి..
- ముగ్గురికి తీవ్ర గాయాలు..



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,పోలేపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది.అదే గ్రామానికి చెందిన ఎండూరి రాజేష్ టిడిపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి రేషన్ డీలర్ గా పనిచేస్తున్నాడు. రాజేష్ కు మరో నెల గడుపు ఉండగానే అదే గ్రామానికి చెందిన బీసీ పెరిక కులస్థుడైన ఆ గ్రామంలో పెత్తనం చేసే బూసాని నాగరాజు అనే వ్యక్తి షాపును కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతో ఆ షాపు ఎస్సీలది కనుక అతనికి సన్నిహితంగా ఉండే ఎస్సి కులానికి చెందిన గంగవరపు జానయ్య అనే వ్యక్తిని అడ్డం పెట్టుకొని అతనితో జనవరి రేషన్ డిడి కట్టించాడు.ఈ విషయం రాజేష్ తెలియగానే రాజేష్ వారిని ప్రశ్నించాడు.దీంతో ఆదివారం రాత్రి గ్రామంలోని చర్చి వద్ద మాట్లాడుకుందాం రమ్మని చెప్పి పథకం ప్రకారం నాగరాజు తన కులానికి చెందిన సుమారు 30 మందితో వచ్చి కులం పేరుతో దూషిస్తూ మిమ్ములను చంపుతానంటూ కర్రలు,ఘాతాల బరిసెలు,కొడవళ్లతో దాడి చేశారు.ఈ దాడిలో ఎండూరి రాజేష్ తో పాటు అతని సోదరుడైన సురేష్ మరియు అతని మేనల్లుడికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఆ సమయంలో అక్కడ ఉన్న ఎస్సీ మహిళలను సైతం పరుష పదజాలంతో అసభ్యకరంగా దూషిస్తూ మిమ్మల్ని చంపుతామని బెదిరించడంతో వారు కాళ్ల ఏళ్ళా పడి బ్రతుకులాడుకొన్నారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.దుర్గి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కొలిమిగుండ్ల కేజీబీవీ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపల్ లక్ష్మి సరోజ





**క్రైమ్ కౌంటర్ న్యూస్-కొలిమిగుండ్ల** మండల కేంద్రమైన కొలిమిగుండ్ల కేజీబీవీ పాఠశాల నందు రామానుజన్ గారి జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మి సరోజ ఆధ్వర్యంలో రామానుజన్ గారి జయంతి నీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గణిత దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ సార్ అబ్దుల్ కలాం గారు పాల్గొన్నారు విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టులను తిలకించి వాటిలో బాగా ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టును ఎంపిక చేసి వారికి పాఠశాల తరపున ప్రథమ, ద్వితీయ బహుమతులను ఇవ్వడం జరిగినది అలాగే గణిత ఉపాధ్యాయులైన డి పర్వీన్ మేడం గారిని బహుమతితో సత్కరించడం జరిగినది మరియు సిఆర్పి రాజేష్ సార్ గారు పాటిస్పేట్ చేసిన ప్రతి విద్యార్థినికి పెన్సిళ్లను బహుమతిగా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంతారావు, మహబూబ్ జాన్, రజిని, జేరిన ,గౌసియా, తదితర ఉపాధ్యాయుని బృందం పాల్గొనడం జరిగినది,

## 20 నెలల పాటు తెదేపాకి సేవలు చేసే అవకాశం కల్పించిన చంద్రన్నకు పార్టీకి రుణపడి ఉంటాను కొమ్మాలపాటి



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** రాజ్యాలు పోయిన రాజసం తగ్గని నాయకుడు ధర్మదాత, దానకర్ణుడు మాజీ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ పల్నాడు అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ . ఆయన సోమవారం మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం కల్పించి పల్నాడు ప్రజలకు 20 నెలలు పాటు సేవ చేసే అవకాశాన్నిచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.నారా చంద్రబాబు గారి లక్ష్య సాధనకు, శ్రీ నారా లోకేశ్ గారి నాయకత్వంలో అనునిత్యం ప్రజా సేవే నాకు ప్రథమ ప్రాధాన్యమన్నారు .20 నెలలు పాటు నాకు సహకరించిన పార్టీ ఇంచార్జిలు, శాసన సభ్యులు,పార్లమెంట్ సభ్యులు,పల్నాడు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులకు, అనుబంధ విభాగాల నాయకులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలకు, బడుగు బలహీన దళిత శ్రామిక కర్షక వర్గాల నాయకులకు, అధికారులకు, అభిమానులకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు కొమ్మాలపాటి సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పసుపు జెండా ఎగరవేసే మహా యాగంలో నాకు సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.నన్ను ఆదరించిన పల్నాడు ప్రజలకు ధన్యవాదములు తెలియజేస్తూసదా మీ సేవలోమీ కొమ్మాలపాటి శ్రీధర్ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

## ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేయాలని నిర్దేశించారు.సచివాలయంలో సోమవారం నాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు.రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు. మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%-%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలుఉండాలన్నారు.




## ఘనంగా వేటపాలెం వెలుగు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం:** వేటపాలెం వెలుగు కార్యాలయం నందు డ్వాక్రా గ్రూప్ యానిమేటర్స్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మరియు యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి క్యాండిల్స్ వెలిగించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ,దయ,క్షమా గుణాలు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్న క్రీస్తు బోధనలు ఆచరణీయ మన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రైస్తవుల అభ్యున్నతికి పాటు పడతానన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ మంచి మనసు కలిగిన ఎమ్మెల్యే కొండయ్య క్రీస్తు బోధనలను అనుసరించి ప్రజలకు మంచే చేస్తారన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.మంచివారికి జీసస్ ఎప్పుడు తోడుగా ఉంటారని,కొండయ్య కి దేవుని దీవెనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు, అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డి.ఎస్.పి ప్రమోద్ కుమార్






**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....** కొలిమిగుండ్ల కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ను ఆర్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి పరిసరా ప్రాంతాలను సందర్శించి సిబ్బందితో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీఐ రమేష్ బాబు మద్దినేని మరియు ఏఎస్ఐలు బాబా ఫక్రుద్దీన్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు

## టీటీడీ కల్తీ నెయ్యి కుంభకోణంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి విచారణ



**డిసెంబర్ 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. ఈ కేసుకు సంబంధించి వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సోమవారం విచారించింది. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న చెవిరెడ్డిని, కోర్టు అనుమతితో అధికారులు ప్రశ్నించారు.సోమవారం ఉదయం 11 గంటల సమయంలో జైలుకు చేరుకున్న సిట్ అధికారులు, మధ్యాహ్నం వరకు చెవిరెడ్డిని విచారించారు. కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన సమయంలో ఆయన టీటీడీ పాలకమండలి సభ్యుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, అప్పట్లో నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఎందుకు మార్చారు ఆ నిర్ణయం వెనుక ఎవరున్నారు అనే కోణంలో అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఈ కుంభకోణంలో భాగమైన వ్యక్తులతో జరిగిన చర్చలు, ఒప్పందాల మార్పునకు దారితీసిన పరిస్థితులపై అధికారులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు సమాచారం. ఒకవైపు మద్యం కేసులో రిమాండ్‌లో ఉండగానే, మరోవైపు టీటీడీ కల్తీ నెయ్యి కేసులో విచారణ ఎదుర్కోవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో త్వరలోనే మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

## బస్సు ఢీకొని మహిళ మృతి



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన మిరియాల లక్ష్మీ(28) నర్సరావుపేట వెళ్ళేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు బస్సు కిందపడి అకడికక్కడకే మృతి చెందింది.బస్సు డ్రైవర్ వాక్కుదవత్ రాజేష్ నాయక్ దుర్గి పోలీస్ స్టేషన్లో లొంగి పోయారు.దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మృతిదేహాన్ని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతురాలి కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## పల్నాడు జిల్లా సత్తెనపల్లి షారోను చర్చిలో ఆదివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు...



ఈ సందర్బంగా వేడుకల్లో పాల్గొని మాట్లాడిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్

## మెదరమెట్ల హైస్కూల్లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే కార్యక్రమం



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మేదరమెట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు అంజలీదేవి ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టమరాజు శ్రీరామచంద్రమూర్తి పాల్గొని శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. గణిత శాస్త్రానికి ఆయన అందించిన సేవలను వివరించారు. విద్యార్థులు గణితం పట్ల మక్కువగా ఉండాలన్నారు. గణిత శాస్త్రం ద్వారా తెలివితేటలు నేర్చుకోవచ్చు అని పుట్టమరాజు శ్రీరామచంద్రమూర్తి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు అసంపూర్తి...ప్రజల ఆందోళన



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** చీరాల పట్టణంలోని పేరాల శృంగార పేటలో కొత్తగా చేపట్టిన డ్రైనేజీ లో నీరు నిలిచిపోయి మురికిగా మారింది. దీనివల్ల దోమలు పెరిగి పిల్లలకు జ్వరాలు, రోగాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పనులను పూర్తి చేయాలని క్రిస్మస్ పండుగ నేపథ్యంలో నీరు నిలిచిపోకుండా డ్రైనేజీని శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు చేయూతనందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధిని అందిస్తున్నారన్నారు.

వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఊరట కలిగిస్తోంది అని పేర్కొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు, అమరావతి మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు 20,38,638 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు.ప్రతి పేదవాడి ఇంటి దాకా ప్రభుత్వం సహాయం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.సిఎంఆర్ఎఫ్ లాంటి పథకాలు ప్రజలకు కష్టకాలంలో అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పరిపాలనకు నిదర్శనమన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని లబ్ధిదారులకు సాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుంది





**విశాఖపట్నం** కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుంది ఈ క్రమంలో క్షేత్రస్థాయి ప్రభుత్వంలో జరిగే జీవోల అమలు.పని తీరు ఎలా ఉందో తెలుసుకునేందుకు సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యులుసత్తెనపల్లి శాసన సభ్యులు. శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు సోమవారం విశాఖలో పర్యటించారు విశాఖపట్నం సంబంధించి జిల్లా కలెక్టర్ గారు. మరియు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించారు

# 75 తాళ్లూరు హై స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవంను సోమవారం ఘనంగా జరిపి ప్రపంచ గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి అన్నారు.గణితంలో ఊహకందని మేధావి అని, ఇన్ఫినిటీ సిరీస్,నంబర్ థియరీ, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, గేమ్ థియరీ వంటి కొత్త ఫార్ములాలను కనుగొని రామానుజన్ ప్రపంచ గణిత మేధావిగా గుర్తింపు పొందారని గణిత సైంటిస్టులు సైతం ఆయన థియరీలను చూసి అబ్బుర పడేవారని,వక్తలు కొనియాడారు.ఆ తర్వాత క్విజ్, ఇతర పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కె.సాంబశివరావు,టి.వెంకట రమణ, పీసి చైర్మన్ జీవి. హనుమంత రావు,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రేరణ శిక్షకుడిగా వెంకటేశ్వరరెడ్డి ఎంపిక..!!



**పెద్దవడుగూరు,క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 22 రిపోర్టర్ సి. రాము :**మండలంలోని బుర్నాకుంట గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి సికింద్రాబాద్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ శిక్షకుడిగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నటుడు ప్రదీప్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందుకున్నారు. అనంతరం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ అన్నిటికన్నా గొప్పదానం విద్యాదానం అని, సమాజంలో ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉందని ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విద్యార్థులను ప్రభావితం చేస్తాయన్నారు.విద్యార్థులకు వారి స్థాయికి అనుగుణంగా వారిలో ఆసక్తిని పెంపొందించే విధంగా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.అనంతరం వ్యక్తిత్వ వికాసం అనే అంశం మీద శిక్షణ సంస్థ చైర్మన్ గంపా నాగేశ్వరరావు అభినందించారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఉత్తమ ప్రేరణ శిక్షకుడిగా ఎంపికైన పట్ల మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , మండల గ్రామ ప్రజలు అభినందించారు.

# శ్రీధర్ రాజకీయాల్లో ఉంటే నాయకులకు గానీ, కార్యకర్తలకు గానీ ఒక ధైర్యం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా (స్పెషల్ కరస్పాండెంట్ ) :** కొమ్మాలపాటి శ్రీధర్ అంటే ఆప్యాయత, అనురాగం, సోషలిజం, గర్వం లేని తత్వం, అందర్నీ పలకరించే గుణం, సుబుద్ధి కలవాడు, మంచివాడు, పల్నాడు జిల్లా ప్రజల్లో తెదేపా పార్టీ నాయకుల్లో శ్రీధర్ అంటే ఒక ధైర్యం. ప్రతిపక్షంలో కూడా శ్రీధర్ అంటే మంచితనం ఆయన సంపాదించుకున్న మంచి పేరు. ఒకపక్క పల్నాడు జిల్లాలో మరోపక్క పెద్దకూరపాడు నియోజకవర్గంలో ఆయన లేని లోటు ప్రజలు ప్రత్యక్షంగా బయటకి చెప్పకపోయినా లోలోపల మదనపడటం నిజం. తెలుగుదేశం పార్టీ ఆయనకిస్తే పెద్ద పదవి ఇవ్వాలి తప్ప ఇచ్చిన పదవి తీసేయటం పాపం. కొమ్మలపాటికి వయసు ఉంది. రాజకీయాల్లో అనుభవం ఉంది. పార్టీకి అతని సేవలు చాలా అవసరం ఉంది. పల్నాడు

జిల్లా పగ్గాలు ఒంటి చేత్తో నడిపించాడు. శ్రీధర్ కావాలని ప్రజలు కోరుతున్నారు ఇది నిజం. బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు తెలుగుదేశం పార్టీలో శ్రీధర్ లేకపోతే పార్టీకి కూడా నష్టమేనని పెద్దలు అనుకుంటున్నారు అధిష్టానం ఒకసారి ఆలోచించి శ్రీధర్ సేవలు పార్టీకి కొనసాగించాలని పల్నాడు జిల్లా వ్యాప్తంగా పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రజల్లో చరిష్మా

ఉన్న నాయకుడిని పక్కకు తప్పిస్తే ప్రజలు ఆవేదన చెందుతారు. ఒక ధర్మదాతగా దానకర్ణుడుగా పేరు ఉన్న కొమ్మాలపాటి శ్రీధర్ ని తెలుగుదేశం పార్టీ ఏ పదవి ఇవ్వకుండా ఉంచటం పల్నాడు జిల్లా ప్రజలకు ఆవేదన కలిగిస్తుంది

# చిన్నవడుగూరు, దివాకర్ రెడ్డి, అయ్యప్ప గ్రామోత్సవం కు విరాళం అందచేత.!!

**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 22 రిపోర్టర్ సి. రాము :**మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సందర్భంగా పెద్దవడుగూరు మండల కేంద్రంలో అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం మరియు అన్నదాన కార్యక్రమంకు తెలుగుదేశం పార్టీ పెద్దవడుగూరు, మండల నాయకులు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి గారు 10,000/- రూపాయలు అందించడం జరిగింది...



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com